తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
13 మే 2025
సంపుటి : 2
సంచిక : 304
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## శ్రీ కంఠమహేశ్వర స్వామి - సురమాంబ దేవి

5వ కళ్యాణ మహోత్సవం మరియు
వనం మైసమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగకు విచ్చేస్తున్న
ఇల్లంద గ్రామ ప్రజలకు, భక్తులకు,
గౌడ బాంధవులకు...
అతిరథ మహాశయులకు...

స్వాగతం-సుస్వాగతం







గడ్డం నాగరాజు గౌడ్
తరంగాలు జాతీయ దినప్రతిక చైర్మన్ & ఎడిటర్

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రత్నం నారగాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
13 మే 2025
సంపుటి : 2
సంచిక : 304
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## ఖబర్దార్ పాక్...

### చీల్చి చెండాడుతాం

- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్దమే మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం



## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

- ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్

మిగతా 2లో




హైరాబాద్,మే12 (తరంగాలు) తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైద రాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి,

## గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

### ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ



హైదరాబాద్,మే12(తరంగాలు) గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు.

## ఆనాడు ఇందిర ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

- ఆమె అపరకాళిక అని వాజ్‌పేయ్ పొగిడారు
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

- చెప్పినా వినని వారిని సైకో అంటారు
- ఈటెల్ రాజేందర్ హాట్ కామెంట్స్





## బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ది లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు.

వివరాలు 2లో




## ఆపరేషన్ సింధూర్ విజయవంతం



- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి
- పాక్లోని పౌరులకు నష్టం కలగుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి

న్యూఢిల్లీ,మే12(తరంగాలు): పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో

- మిగతా 2లో పేజిలో

## వైసిపి శ్రేణలపై దాడులు తప్ప సాధించిందేమిటి?



- మాజీమంత్రి విడుదల రజనీపై పోలీసుల తీరు దారుణం
- మండిపడ్డ మాజీ వైకాపా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

## రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం




2లో

- జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆయుధం...



# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

(మొదటి పేజీ (తరువాయి)

ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా




చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు.

# వైసిపి శ్రేణలపై దాడులు తప్ప సాధించిందేమిటి?

కాకినాడ,మే12 వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. మాజీ మంత్రి విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడ్డ ఆయన.. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండని, వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు. విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండి. వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై దృష్టి పెట్టండి. తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ పథకాలకు చరమగీతం పలికారు' అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తూర్పుగోదావరి జిల్లాలో మాట్లాడుతూ మండిపడ్డారు.

## రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం

అమరావతి,మే12 రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండిపడ్డారు.
మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే తమకు -టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పుకొచ్చారు.

## ఆనాడు ఇందిర ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

హైదరాబాద్,మే12 ప్రస్తుతం భారత్- పాకిస్తాన్ యుద్ధంపై చర్చ కంటే ఎక్కువ ఇందిరా గాంధీ ఉన్నప్పుడు జరిగిన యుద్ధం గురించే ఎక్కువగా మాట్లాడుతున్నారని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1971లో భారత్- పాక్ మధ్య భయంకర యుద్ధం జరిగింది.. అప్పుడు ప్రధాని ఇందిరమ్మ తీసుకున్న నిర్ణయాలు.. ధైర్యాన్ని యావత్ ప్రపంచం మెచ్చుకుంది.. ఇందిరా గాంధీ యుద్ధం చేసే సమయంలో కూడా ప్రతిపక్షంతో కూడా విమర్శలు రాకుండా చేశారని పేర్కొన్నారు. ఈ మధ్య జరగుతున్న పాకిస్తాన్- ఇండియా మధ్య యుద్ధంతో ఇందిరా గాంధీ జ్ఞాపకం వచ్చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతుంది అని జగ్గారెడ్డి తెలిపారు.

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సింఎం రేవంత్ భేటీ

దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానిం చినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు.

## ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

న్యూఢిల్లీ,మే12( పాకిస్తాన్ కాచుకో..ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు.
ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు.

## బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

ఖమ్మం,మే12: జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు

(మొదటి పేజీ (తరువాయి)

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య సంక్లిష్టం :
ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళ రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000 సంవత్సరంలో జీవో ఎంఎస్ నంబర్ 3 తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3 పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్ ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్దిని కోల్పోయారు అని సిఎం అన్నారు.
చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం :
జీవో నెంబర్ 3 పునరుద్దణ లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణామాలపై అధికారులతో సీఎం చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్ధిని పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3 పునరుద్దరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి సిఎం అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో తిరిగి ఈ ఉత్తర్వుల ద్వారా లభించే లబ్ధిని గిరిజనులకు తిరిగి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని, ఇందులో భాగంగా న్యాయ పరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సిఎం అన్నారు.

ముఖ్యమంత్రి ముందు మూడు ఆప్షన్లు :
జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండవ ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి యొక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిక్షించడం వంటి అవకాశాలను అధికారులు సిఎం దృష్టికి తీసుకువచ్చారు.

## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ



సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తు న్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభు త్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోం దన్నారు. నంబర్ 1రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

హైదరాబాద్,మే12 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండి పడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువు కుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు- వాదిస్తరు.. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

# కూసుమంచి పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభం..




పాలేరు ఆర్సీ, 12మే( తరంగాలు ). కూసుమంచి ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మర్ క్యాంపు ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి 11 వరకు కొనసాగుతు ందన్నారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ఆటలు, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగా తదితర అంశాలపై ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 9 వ తరగతి చదివే విద్యార్థులు ఈ శిబిరానికి రావొచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచినీరు, అల్పామారం, మధ్యా హ్న భోజనం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవి కాలంలో సమయం వృథా చేసుకోకుండా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శ్రీ ఆంజనేయ స్వామి యాగంలో పాల్గొన్న శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి





నర్సంపేట మే 12 (తరంగాలు)నర్సంపేట పట్టణం సర్వపురంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మహాయాగంలో పాల్గొని పూజలు నిర్వహించిన.నర్సంపేట శాసనసభ్యులు. దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ.సంతోషాలతో, అధిక వర్షాలు పడాలని పాడిపంటలతో రైతులు సంతోషంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆంజనేయ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జఫర్గడ్ ప్రతినిధి, మే 12,(తరంగాలు):

అప్పుల బాధలు తాళలేక ఉరివేసుకొని వ్యక్తి ఒకరు మృతి చెందిన ఘటన జఫర్ గడ్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై భానతు రాంచరణ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాల్వ రాజు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. వ్యవసాయ పెట్టుబడుల కోసం టీజీబి బ్యాంకు నుండి 1,30,000 రుణ సదుపాయం పొందాడు. అలాగే ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి మరి కొంత లోన్ తీసుకున్నాడు తనకున్న మూడు ఎకరాల వ్యవసాయ భూమి లో పండిన పంట కుటుంబ అవసరాల నిమిత్తం పిల్లలకు చదువుకు సరిపోయేది కాదు ఈ క్రమంలో అతను బ్యాంకు అప్పు ఎలా తీర్చాలి పిల్లలు పెద్దవారు అవుతున్నారు ఇంకా ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని వాయిదా సొమ్ము చెల్లించే విషయంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. దీంతో మనోవేదన గురైన కాల్వ రాజు ఆదివారం రోజున ఎవరు లేని సమయంలో తన వ్యవసాయ పొలం ఉన్నా పశువుల కొట్ట వద్ద ఒక త్రాడు సహాయంతో పక్కనే ఉన్న చెట్టుకు ఉరి వేసుకున్నాడు. ఆదివారం రోజు మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మృత్తిని తండ్రి కాల్వ వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## వందేమాతరం టీమ్ ఆధ్వర్యంలో మురళీ నాయక్ ఘన నివాళి

తనకల్లు మే 12 శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ లో వందేమాతరం టీం సభ్యులు ఉగ్రవాదుల దాడిలో అమరుడైన వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని వందేమాతరం టీమ్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఐ నాగేంద్ర తనకల్ ఎస్సై ఎస్ ఐ గోపి , నల్లచెరువు ఎస్సై మగ్బుల్ అలాగే కొక్కంటి క్రాస్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా తనకల్లు మండల ప్రజలు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

**మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి**

**సిఐటియు చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్**



చెన్నారావుపేట మే 12 (తరంగాలు) సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు (సెంట్రల్ ఆఫ్ ఇండియాన్ ట్రేడ్ యూనియన్స్) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ,మోడీ పాలనలో పోరాడుతూ కాపాడుకోవలసిన గత్యంతరం ఏర్పడిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేయజూస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం యాజమాన్యాల కొమ్ము కాయడమే అన్నారు. లేబర్ కొడ్స్ అమలయితే కార్మికులు సంఘం పెట్టుకోవడానికి సమ్మె చేయడా నికి హక్కులు కఠినతరం అవుతాయన్నారు. ఎనిమిది గంటల పని దినం పోయి 12 గంటల పని దినం వస్తుందని, కార్మికుల హక్కులు కాలరాయపబడి దుర్భర పరిస్థితులలో కి నెట్టబడతారన్నారు. కాబట్టి లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ, వ్యవసాయ ,ఉపాధి కూలీలు కార్మిక సంఘాల ఆద్వర్యంలో జరుగుతున్న మే 20 సార్వత్రిక సమ్మెలో సిఐటియు కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, జిపి కార్మికులు , కార్మికులందరూ సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జిపి జిల్లా కార్యదర్శి అబ్బా దాసి అశోక్ దూడయ్య , రాజు , రవి తిరుపతి, సాయి చందు ,ఎండి పాషా ,రాజు తదితరులు పాల్గొన్నారు



## శ్రీశ్రీశ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మే 22 (తరంగాలు)నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటలోని శ్రీశ్రీశ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి దేవాలయంలోజరుగుతున్నబ్ర హ్మోత్సవాల్లో భాగంగావార్షికకళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యేదొంతిమాధవరెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయ ప్రధాన అర్చకులు ఆశీస్సులు అందించారు శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు,భక్తజనం పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడాలి

**- బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



పాలేరు ఆర్సీ, 12మే (తరంగాలు ). .పాలేరు నియో జకవర్గంలో కూసు మంచి మండల కేంద్రం లోని అత్యంత విలువైన ప్రభుత్వ భూముల ం కబ్జా కు గురికావడం. ఆందోళ నకరమని బీజేపీ జిల్లా నాయ కుడు గుండా ఉపే ందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అక్రమ కట్టడాలు చూస్తుంటే ప్రభుత్వ పాలన ఎంత సమర్ధవంతంగా పనిచేస్తుంది తెలుస్తుందని దుయ్యబట్టారు. స్వయానా రెవెన్యూ శాఖ మంత్రి నియోజకవర్గంలో నిబంధనల ఉల్లంఘన జరుగుతుంటే అధికారులు మౌనం పాటించటం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. సూర్యాపేట పాత రహదారిపై నిత్యం అధికారులు, మంత్రులు, అటు నుండి ప్రయాణిస్తున్నప్పటికి రెవిన్యూ అధికారులకు అక్రమ కట్టడాలు కనపడక పోవటం విచిత్రకరంగా ఉందన్నారు. మండల కేంద్రము పరిధిలోని శెనగకుంట చెరువు పరిధిలో సర్వే నంబర్ 201లో నిబంధనలకు పాతరేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. వివిధ పనుల నిమిత్తం అధికారుల వద్దకు సామాన్య ప్రజలు వెళితే వంద ప్రశ్నలతో రకరకాలుగా కొర్రీలు పెడుతూ పని చేయని అధికారులు, అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూముల వ్యవమారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోకుండా ఉండటం ప్రభుత్వం భూములను ఎలా సంరక్షిస్తుంది అనే విషయం స్పష్టం అవుతోంది. ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి శెనగకుంట చెరువును పూర్తి స్థాయిలో సర్వే చేసి, హద్దులు గుర్తించి, కబ్జాల నుండి కాపాడాలని కోరారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## నిర్మాణరంగా కార్మికుల కేంద్ర చట్టం రక్షణకై దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి

**రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు**

నల్లగొండ భవన నిర్మాణ కార్మికుల 1996 కేంద్ర చట్టం రక్షణకై మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో నిర్మాణరంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరి రాములు కార్మికులకు పిలుపునిచ్చారు.

తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. సందర్భంగా వంగూరి రాములు మాట్లాడుతూ అనేక దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల 1996 కేంద్ర చట్టాన్ని, 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని కాపాడుకోవడం కోసం జరుగుతున్న ఈ దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం కదం తొక్కాలని కోరారు. ఈ చట్టాలే రద్దు అయితే కార్మికులు ఇప్పటిదాకా అనుభవిస్తున్న సంక్షేమ పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు.పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెన్యువల్ తేదీ దాటిపోయిన కార్డులన్నిటిని వెంటనే రన్వేలు చేయాలని కోరారు.కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాలు పోరాడుతుంటే ఉన్న వెల్ఫేర్ బోర్డు నే నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వాలు చూస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డులో 5500 కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని వాటిని కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ఇష్టం వచ్చినట్లుగా దుబారా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ అనుమతి లేకుండా బోర్డు నిధులు ఖర్చు చేయరాదని నిబంధన ఉన్న పాటించడం లేదని ఆరోపించారు. బోర్డు ద్వారా అమలవుతున్న ఈ పథకాలను బీమా కంపెనీలకు అప్పచెప్పితే వద్దని కోరారు.1996 కేంద్ర చట్టం రద్దయితే బోర్డు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని సెస్సునిధులు వసూలు కుదిస్తారని దీనితో కార్మికులకు అందుతున్న ఈ కొద్దిపాటి సంక్షేమ పథకాలు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు.కార్మిక వర్గ హక్కుల కోసం జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే నాగరాజు సమీక్ష సమావేశం









హన్మకొండ ప్రతినిధి, మే 12,తరంగాలు:హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు వచ్చే వర్షాకాలం నాటికి చెరువులు, కుంటలు, కెనాల్లు పరిరక్షణ కోసం అలాగే వర్షాకాలంలో కురిసే నీటిని చెరువులు కుంటలు నింపుకొని వాటి సంరక్షణ మరియు రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులు తమ మండల, గ్రామాల్లో చెరువులు, కుంటలు, కాలువల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారి ముందే విషయాలను ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ నా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో చెరువులు, కుంటలు, కెనాల్లు పరిరక్షణ కోసం అధికారులు బాధ్యతగా తీసుకొని తగు చర్యలు తీసుకోనీ వర్షాకాలం నాటికి రైతులకు ఏ సమస్య లేకుండా చూడాలని అలాగే ఎవరైనా కాలువలను తూములను విధ్వంసం మరియు కబ్జాలకు గురికాకుండ చూడాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అలాగే మున్సిపల్ పరిధిలో ఉన్న నాళాలను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అక్రమాలు పాల్పడుతున్నారని వాటిని పరిరక్షించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ పెండింగ్ సమస్య ఉన్న తమ దృష్టి తీసుకొని వస్తే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్చించి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అధికారులు ఎవరూ అలసత్యం వహించకుండా పనులు చేయించి రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, డిఈలు, ఏఈలతో పాటు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాక్ సమైక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో "జల దాన కేంద్రం ప్రారంభం"

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,డాక్టర్ వన్నాల వెంకటరమణ**










వరంగల్ ప్రతినిధి, మే 12,తరంగాలు :వాక్ సమైక్య ఫౌండేషన్ వారి సహకారంతో డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో "జల దాన కేంద్రం ప్రారంభించారు.జలదానం వన్నాల అరవింద్ కుమార్ సమైక్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన జలదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి జలదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టి లో పెట్టుకొని ప్రజల యొక్క దాహాన్ని తీర్చడం కోసం డాక్టర్ వన్నల వెంకటర మణ జల దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు చల్లని తాగునీరు అందించ, వందమందికి చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది.

వాక్ సమైక్య ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా జిల్లాలో పాలు సేవ కార్యక్రమలు నిర్వహి స్తూ, ప్రజల మన్నలను పొందుతూ సమాజ సేవలో ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్య క్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయల్, మైదం సుదర్శన్, వెనిశెట్టి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంక్షేమం కోసం

**మోకాళ్లపై పై గూడెం**

**మెట్లు ఎక్కిన ముగ్గురు మిత్రులు**

లక్షెట్టిపేట మే 12 ఆపరేషన్ సింధూర్ తో భారత జవాన్ల పరా క్రమాన్ని ప్రపంచం మొత్తం కొనియాడుతున్న వేళ భారత త్రివిధ దళాలకు భారత దేశ 140 కోట్ల ప్రజలు తమ పూర్తి సహకారం అందిస్తున్న వేతమ వంతుగా భారత జవాన్ల సంక్షేమం కోసం వారు ఎల్లవేళలా క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తూ మరో అన్నవరం అయిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి మెట్లను మోకాళ్లపై ఎక్కి ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు దేవుణ్ణి ప్రార్థిస్తూ ఆ ముగ్గురు మిత్రులు తమ మొక్కును నెరవేర్చుకున్నారు. పట్టణానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం ప్రధాన కార్యదర్శి నరేందుల సాహితి, కార్యనిర్వాహక కార్యదర్శి అక్కినపల్లి రాధిక, మరో మిత్రురాలు అశ్విత లు మోకాళ్లపై సత్యనారాయణ స్వామి దేవస్థానం మెట్లు అన్ని ఎక్కి దేశ సంక్షేమం



కోసం, భారత జవాన్ల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# శ్రీ కంఠమహేశ్వర స్వామి - సురమాంబ దేవి

## 5వ కళ్యాణ మహోత్సవం మరియు



వనం మైసమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగకు విచ్చేస్తున్న
ఇల్లంద గ్రామ ప్రజలకు, భక్తులకు,
గౌడ బాంధవులకు... అతిరథ మహాశయులకు...



**స్వాగతం-సుస్వాగతం**



**పెద్దగోని కవిరాజు గౌడ్**
గౌడ సంఘం వర్ధన్నపేట మండల
ప్రధాన కార్యదర్శి

**గడ్డం నాగరాజు గౌడ్**
తరంగాలు జాతీయ దినప్రతిక
చైర్మన్ & ఎడిటర్


శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి - సురమాంబదేవి
5వ కళ్యాణ మహోత్సవము, శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగకు
విచ్చేయుచున్న గౌడ కుల బంధువులకు మరియు గ్రామ ప్రజలకు, భక్తులకు
స్వాగతం
సుస్వాగతం




# నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు**

హైదరాబాద్,మే12: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో



హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు-ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

# విపత్తు సమయంలో సమయస్ఫూర్తి ముఖ్యం

- భయపడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలి
- బమాక్ డ్రిల్ నిర్వహణలో అధికారులకు అవగాహన
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మే12 ఎలాంటి విపత్తు సంభవించినా భయాందోళనలకు

# మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

**భారత్ కూల్చివేతపై పాక్ స్పందన**



ఇస్లామాబాద్,మే12 :ఆపరేషన్ సిందూర్ ÷-లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

# ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ దందా

హైదరాబాద్,మే12: హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు. పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టు-బడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటు-ందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఖురేషి చెప్పారు. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు- ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఖురేషి తెలిపారు.

# యువకుడిని హత్య చేసిన గంజాయి ముఠా

హైదరాబాద్,మే12: సనగరంలో గంజాయి ఓ ముఠా రెచ్చిపోయింది. నగరంలోని కెపిహెచ్‌బి పరిధి సర్దార్‌పటేల్ నగర్‌లో ఓ యువకుడిపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్దార్ పటేల్ నగర్‌లోని ఒక పార్కులో అర్ధరాత్రి గంజాయి సేవిస్తూ అల్లరి చేస్తున్న గంజాయి గ్యాంగ్‌ను పక్కనే ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వెంకటరమణ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించాడు. అయితే గంజాయి మత్తులో ఉన్న ముఠా ఆగ్రహంతో వెంకటరమణపై దాడి చేశారు. ఇనుప రాడ్డుతో గుండెల్లో పొడిచి దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**



హైదరాబాద్,మే12ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని.. పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ.అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది. ఇక బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ హైదరాబాద్ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు- హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని హెచ్చరించింది.



# కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడు

## క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కం

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ స్పందించాడు. కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడని కొనియాడని సచిన్.. తన ఆటతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచాడని చెప్పాడు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ మరింత సక్సెస్ సాధించాలని ఆకాంక్షించాడు. విరాట్ కోహ్లీ సోమవారం సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగభరతమైన పోస్ట్‌తో టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. గుండె నిండా సంతోషంతో తనకు నచ్చిన ఆట నుంచి తప్పుకుంటున్నానని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు.కోహ్లీ రిటైర్మెంట్‌పై ఎక్స్‌వేదికగా స్పందించిన సచిన్.. ఓ సంఘటనను గుర్తు చేసుకున్నాడు. తన చివరి టెస్ట్ మ్యాచ్ రోజు కోహ్లీ చేసిన పని ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపాడు. 'కోహ్లీ.. నువ్వు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో నాకు ఓ అద్భుతమైన ఘటన గుర్తుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం నా చివరి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా.. నువ్వు మీ దివంగత తండ్రి ఇచ్చిన ఓ దారాన్ని నాకు బహుమతిగా ఇచ్చేందుకు ప్రయత్నించావు. అది నీ వ్యక్తిగతమైనది కావడంతో నేను స్వీకరించలేకపోయాను. అయితే ఆ చర్య నా హృదయాన్ని హత్తుకుంది. నా మనసులో చిరస్థాయిగా ఉండిపోయింది.అలాంటి దారాన్ని నేను ఇవ్వలేను. దయచేసి నా అభిమానాన్ని, అభినందనలను స్వీకరించండి. నీ ఆటతో ఎంతో యువ క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చావు.

# కోహ్లీ సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలి

### భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్



టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. విరాట్ కోహ్లీ బీసీసీఐకి సమాచారం ఇచ్చాడు. ఈ విషయంలో ఫ్యాన్స్‌తో పాటు క్రీడా లోకం ఆశ్చర్యానికి గురైంది. విరాట్ రిటైర్మెంట్ కావద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. అభిమానుల నుంచి అనుభవజ్ఞులైన క్రికెటర్ల వరకు విరాట్ కోహ్లీని ఒప్పించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ కూడా విరాట్ రిటైర్మెంట్ తీసుకోవద్దని సలహా ఇచ్చాడు. దీనితో పాటు విరాట్ ఇప్పుడు టెస్ట్ నుంచి ఎందుకు రిటైర్ కాకూడదో కూడా మహ్మద్ కైఫ్ చెప్పాడు.విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో క్రికెట్ వర్గాలు ఆయనను అలా చేయవద్దని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నాయి. భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ కూడా కోహ్లీని రిటైర్ కావద్దని విజ్ఞప్తి చేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ గురించి బీసీసీఐకి తెలియజేశాడు. ఈ వార్త వచ్చినప్పటి నుంచి ఇది ప్రతిచోటా చర్చించబడుతోంది. జూన్ 20న ఇంగ్లాండ్‌తో ప్రారంభమయ్యే 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాలని కోహ్లీని కోరుతూ మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశాడు.మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో విరాట్ కోహ్లీ కోసం ఒక ప్రత్యేక సందేశం ఇచ్చాడు. విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ వెళ్లి తన సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలని ఆయన అన్నారు. టీ20 ప్రపంచ కప్ లాంటి గొప్ప విజయంతో విరాట్ కోహ్లీ తన కెరీర్‌ను ముగించాలని కూడా కైఫ్ అన్నాడు. భారత సింహం విరాట్ కోహ్లీ ఇప్పుడు విశ్రాంతి తీసుకునే మూడ్‌లో ఉన్నాడని కైఫ్ పేర్కొన్నాడు. కోహ్లీ మనసు రిటైర్మెంట్ వైపు పయనిస్తోందని.. ఇంగ్లాండ్ వెళ్లి అక్కడ తన సత్తాను నిరూపించుకుని.. కెరీర్‌ను గొప్పగా ముగించాలని తాను అనుకుంటున్నానని అన్నాడు.మహ్మద్ కైఫ్ కంటే ముందు బ్రియాన్ లార్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ వింటి దిగ్గజాలు కూడా కోహ్లీని రిటైర్ కావద్దని కోరారు. ఇంగ్లాండ్ సిరీస్‌లో కోహ్లీ అనుభవం భారత్‌కు అవసరమని నవజ్యోత్ సింగ్ సిద్ధూ అన్నారు. బ్రియాన్ లారా కూడా సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ అవసరం చాలా ఉందని.. కోహ్లీ రిటైర్ కాబోదని లారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో మిగిలిన కాలంలో 60 కంటే ఎక్కువ సగటును కలిగి ఉంటాడని బ్రియాన్ లారా అన్నారు.విరాట్ కోహ్లీ 2011లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు.



# కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్



ఇంగ్లాండ్ పర్యటనకు ముందుకు టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్?కు రిటైర్మెంట్? ప్రకటిస్తారని వస్తున్న వార్తలే నిజమయ్యాయి. తాజాగా కింగ్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2011లో జమైకాలోని కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌పై అరంగేట్రం చేసిన విరాట్, సుమారు 14 ఏళ్ల పాటు అద్భుతమైన కెరీర్‌ను ఆస్వాదించాడు. అలా తన టెస్ట్? కెరీర్?లో నమోదైన కోహ్లీ రికార్డులను ఓసారి నెమరవేసుకుందాం.14 ఏళ్లపాటు భారత్ తరఫున టెస్టులకు ప్రాతినిధ్యం వహించిన విరాట్, తన కెరీర్‌లో 123 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. భారత కెప్టెన్‌గా అత్యధిక పరుగులు (5864) చేశాడు. మొత్తం 30 సెంచరీలు బాదాడు. కాగా, 2025 జనవరి 3వ తేదీన ఆస్ట్రేలియాతో కోహ్లీ చివరి టెస్టు ఆడాడు. టీమ్ ఇండియా తరఫున టెస్ట్?లో అత్యంత విజయవంతమైన కెప్టెన్?గా నిలిచాడు విరాట్ కోహ్లీ. 68 టెస్టులకు నాయకత్వం వహించిన అతడు 58.82 విజయశాతంతో 40 విజయాలు సాధించాడు.కోహ్లీ నాయకత్వంలో టీమ్ ఇండియా విదేశాల్లో ల్యాండ్ మార్క్ విజయాలు సాధించింది. వాటిలో ఫస్ట్ అండ్ బెస్ట్ ఆస్ట్రేలియా సిరీస్ విజయం (2018-2019). ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి ఆసియా కెప్టెన్?గా రికార్డు సృష్టించారు.టెస్ట్?ల్లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన టీమ్?ఇండియా ప్లేయర్?గా విరాట్?(7) నిలిచాడు. సచిన్, సెహ్వాగ్? రికార్డులను బ్రేక్ చేశాడు. వరుసగా నాలుగు టెస్ట్ సిరీసుల్లో నాలుగు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక బ్యాటర్ కోహ్లీనే. రాహుల్ ద్రవిడ్, డ్రాన్ బ్రాడ్?మెన్?ను అధగమించాడు. విరాట్ కోహ్లీ 2008లో భారత్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ తన తొలి టెస్ట్ ఆడడానికి 3 సంవత్సరాలు వేసి ఉండాల్సి వచ్చింది. 2011 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళ్లింది. విరాట్ కోహ్లీ జమైకాలో కింగ్‌స్టన్‌లోని సబీనా పార్క్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ మొదటి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 15 పరుగులు చేశాడు. అదే సంవత్సరం వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌పై విరాట్ కోహ్లీ తొలి అర్ధ సెంచరీ చేశాడు.2012 ప్రారంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో మొదటి రెండు టెస్టుల్లో విఫలమైన తర్వాత.. విరాట్ మూడో మ్యాచ్‌లో 75 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన చివరి టెస్టులో భారత్ ఓడిపోయింది కానీ విరాట్ 1167 పరుగుల ఇన్నింగ్స్‌తో మెరిశాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. విరాట్ కోహ్లీ భారత్ తరఫున 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో కోహ్లీ 46.85 సగటుతో 30



సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ టెస్టుల్లో ఏడు డబుల్ సెంచరీలతో టెస్ట్ ఫార్మాట్‌లో తనను తాను ఒక లెజెండ్‌గా నిరూపించుకున్నాడు. అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ సునీల్ గవాస్కర్(4), సచిన్ టెండూల్కర్(6), వీరేంద్ర సెహ్వాగ్(6), రాహుల్ ద్రవిడ్(5) కంటే చాలా ముందున్నాడు. భారత్ తరఫున అత్యధిక టెస్టులు గెలిచిన కెప్టెన్‌గా కూడా విరాట్ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా 40 టెస్టుల్లో విజయం సాధించింది. రెండు స్థానంలో ఉన్న ఎంఎస్ ధోని పేరు మీద 27 విజయాలు ఉన్నాయి. భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ మాత్రమే కోహ్లీ కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఈ ముగ్గురూ 10 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు. సెంచరీల పరంగా విరాట్ కోహ్లీ నాల్గవ స్థానంలో ఉన్నాడు. సెంచరీలలో కూడా సచిన్, ద్రవిడ్, గవాస్కర్ పేర్లు కోహ్లీ కంటే ముందున్నారు. తన కెరీర్‌లో చివరి టెస్టును ఆస్ట్రేలియాతో సిడ్నీలో ఆడాడు.

**విరాట్ వీడ్కోలు.. కారణాలేంటి?**

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త చక్రం జూన్‌లో ప్రారంభం కానుంది. ఒక చక్రం రెండు సంవత్సరాలు ఉంటుంది. దీని తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. రెండేళ్ల పాటు టెస్ట్ ఆడటం



విరాట్ కోహ్లీకి కష్టమే. ఈ పరిస్థితిలో యువ ఆటగాళ్లు ఆడితే ఫైనల్ వచ్చే సమయానికి వారు మంచి అనుభవాన్ని పొందుతారు.విరాట్ కోహ్లీ చాలా కాలంగా టెస్టుల్లో అంతగా రాణించలేకపోతున్నాడు. 2019 చివరి నాటికి విరాట్ కోహ్లీ టెస్ట్ సగటు దాదాపు 55గా ఉంది. ఇప్పుడు అది 47 కంటే తక్కువకు పడిపోయింది. 2020 నుంచి విరాట్ టెస్టుల్లో కేవలం మూడు సెంచరీలు మాత్రమే చేశాడు. ఈ కాలంలో విరాట్ సగటు 35 కంటే తక్కువగా ఉంది.విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌లో తన బలహీనతలలో ఒకదానితో చాలా ఇబ్బంది పడ్డాడు. ఆఫ్ స్టంప్ వెలుపల బంతుల్లో విరాట్ కోహ్లీ ఎక్కువగా ఔట్ అవుతున్నాడు. గత ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ అలాగే ఔట్ అయ్యాడు. ప్రతిసారీ బంతి అతని బ్యాట్ అంచును తాకి ఔట్ అయ్యాడు.విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 36 సంవత్సరాలు. రెండేళ్ల తర్వాత అంటే 2027లో వన్డే ప్రపంచ కప్ జరగనుంది. రోహిత్ లాగే విరాట్ దృష్టి అంతా వన్డే ప్రపంచ కప్ పైనే ఉన్నట్లు అనిపిస్తోంది. భారత్ చివరిసారిగా 2023లో ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఆ జట్టు అక్కడ ఓడిపోయింది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసినందుకు విరాట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కూడా నిలిచాడు.విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్‌తో విసిగిపోయాడు. విరాట్ కోహ్లీకి ఇక ఈ ఫార్మాట్‌లో ఆడాలనే కోరిక లేదు. ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా విరాట్ కోహ్లీ తన సహచరులతో చాలా సార్లు నా పని అయిపోయిందని చెప్పాడు.



# 'సీజ్?ఫైర్' అనౌన్స్?మెంట్

2025 ఐపీఎల్ వారం రోజులపాటు వాయిదా పడడం వల్ల చాలామంది ఫారిన్ ప్లేయర్లు, కోచ్?లు తమతమ స్వదేశాలకు వెళ్లిపోయారు. పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ కూడా శనివారం రాత్రి ఇంటికి పయనమయ్యాడు. ఈ క్రమంలోనే దిల్లీ ఎయిర్?పోర్ట్?లో ఆస్ట్రేలియా వెళ్లేందుకు ఫ్లైట్ ఎక్కాడు. అయితే విమానం ఎక్కిన తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య సీజ్?ఫైర్ ఒప్పందం కుదిరినట్లు ప్రకటన రావడంతో ఆఖరి నిమిషంలో పాంటింగ్ మనసు మార్చుకున్నాడు. వెంటనే ఫ్లైట్ దిగిపోయాడు. సీజ్?ఫైర్ అగ్రిమెంట్?తో పాంటింగ్? దిల్లీలోనే ఉండాలని నిర్ణయించుకున్నట్లు పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ సతీశ్ మేనన్ వెల్లడించారు. అయితే తాను ఒక్కడే కాకుండా తమతమ దేశానికి వెళ్లాలని నిర్ణయించుకున్న పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లను కూడా భారత్?లో ఉండేలా పాంటింగ్ ఒప్పించినట్లు సతీశ్ చెప్పారు. మార్కస్ స్టాయినిస్ ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్, బార్ట్‌లెట్‌తో మాట్లాడిన పాంటింగ్ భద్రత విషయంలో భరోసా ఇచ్చినట్లు తెలిపారు. 'ఫారిన్ ప్లేయర్లుకు యుద్ధం లాంటి పరిస్థితులు అలవాటు లేదు. అందుకే వాళ్లు ఆందోళన చెందారు. అది సహజమే. వీలైనంత తొందరగా వాళ్లు తమ దేశానికి




వెళ్లిపోవాలని కోరుకున్నారు. మేం కూడా వాళ్ల పరిస్థితి అర్థం చేసుకుంటాం. కానీ, కాల్పుల విరమణ ప్రకటన తర్వాత ప్లేయర్లు భారత్‌లోనే ఉండేలా పాంటింగ్ ఒప్పించాడు' అని సతీశ్ మేనన్ పేర్కొన్నారు. అయితే పంజాబ్ ఫారిన్ ప్లేయర్ మార్కో యాన్సెన్ (సౌతాఫ్రికా) మాత్రం దుబాయ్ మీదుగా ఇంటికి వెళ్లిపోయాడు.

## సంపాదకీయం

# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటికే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివారణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది.

ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందంని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు

తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.

ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది.

# సేవాభావానికి పెట్టింది పేరు వారు

## ఆస్పత్రుల్లో నిరంతర సేవల్లో నర్సులు- మే12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



విశాఖపట్టణం,మే12 సేవాభావానికి సిస్టర్స్ పెట్టింది పేరు. ఆస్పత్రుల్లో రోగులకు సేవలు చేయడంలో నిరంతరాయంగా వారు చేస్తున్న కృషి అభినందనీయం. మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. ఆధునిక నర్సింగ్ స్థాపకురాలిగా పరిగణించబడే ఫ్లోరెన్స్ నైటింగేల్ (1820-1910) పుట్టినరోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సుల కృషి మరువలేనిది. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సులు సమాజానికి అందించే విలువైన సేవను గుర్తుంచు కోవడానికి మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా పాటిస్తారు. ఈ సంవత్సరం నర్సుల దినోత్సవ సందేశం 'మన నర్సులు - మన భవిష్యత్తు : నర్సుల సంరక్షణ ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుంది' గా పిలుపునిచ్చారు. అధికారికంగా నర్సులను, వారి సహకారాన్ని గుర్తించే ఆలోచన 20వ శతాబ్దం మధ్యలో రూపుదిద్దుకోవడం ప్రారంభమైంది. 1953లో, యుఎస్ ఆరోగ్య, విద్య మరియు సంక్షేమ శాఖ అధికారిణి డోరతీ సదర్లాండ్ ఈ ఆలోచనను అధ్యక్షుడు డ్వైట్ డి. ఐసెన్‌హోవర్‌కు ప్రతిపాదించారు. కానీ ఆ సమయంలో దానిని ఆమోదించలేదు. అయితే 1965లో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సస్ (ఐసిఎన్) మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించడం ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులను గౌరవించడానికి మే 12ను 1974లో అధికారికంగా ప్రపంచవ్యాప్త వేడుకగా ప్రకటించారు. భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగానికి మలయాళీ నర్సుల సహకారం ప్రత్యేకమైనది. వారి అంకితభావం, కరుణతో, మలయాళీ నర్సులు స్వదేశంలో మరియు విదేశాలలో సమానంగా అంగీకరించబడ్డారు. క్లిష్ట పరిస్థితులలో కూడా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో వారు కరుణతో కూడిన సేవలను అందిస్తారు. కేరళకు చెందిన నర్సులు గల్ఫ్ దేశాల నుండి యునై-టె-డ్ స్టేట్స్, యూరప్‌కు సేవలను అందిస్తున్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో మలయాళీ నర్సుల సేవను ప్రపంచం మొత్తం గుర్తించింది. నిపా వైరస్‌తో మరణించిన సిస్టర్ లిని పుతుస్సేరి మలయాళీలకు గర్వకారణం, బాధాకరమని అనేకమంది పేర్కొంటు-న్నారు. వారి అంకితభావం, ఓర్పు, ప్రేమపూర్వకంగా పేషెంట్ల బాధ నుండి ఉపశమనం అందిస్తున్న మలయాళీ నర్సులకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. సంక్షోభ సమయాల్లో ఆదుకున్నందుకు, రోగులను జాగ్రత్తగా చూసుకున్నందుకు, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పుడు చిరునవ్వుతో వీడ్కోలు పలికినందుకు ధన్యవాదాలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులందరికీ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# చర్చలకు ముందురోజు ప్రశాంతత

## ఆదివారం నుంచి సోమవారం వరకు నిశ్శబ్దం- వెనక్కి తగ్గిన పాక్..సరిహద్దుల్లో ఆగన కాల్పుల మోత



న్యూఢిల్లీ,మే12 ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్న క్రమంలో పాక్ దారికి వచ్చినట్లే కనిపిస్తోంది. శనివారం రాత్ర మరోమారుకాల్పులకు తెగబడడంతో భారత్ ఆపరేషన్ సింధూర్ ముగియలేదని, గట్టిగా బదులిచ్చింది. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఇరుదేశాల జీడీఎంవోలు హాట్‌లైన్‌లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉండడంతో పాక్ కాల్పులకు తెగబడకుండా సంయమనం పాటించింది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘనలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుండానే చర్చలు జరగాలని భారతదేశం పేర్కొంది. ఇప్పటికే శనివారం 3.35గంటల కు భారత్ డీజీఎంఓతో హాట్‌లైన్‌లో పాకిస్తాన్ డీజీఎంఓ మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపా దించి.. వెంటనే అమలు చేయాలని పాకిస్తాన్ కోరింది.

48 గంటల పాటు కాల్పుల విరమణ అమలు తర్వాత చర్చలకు పాకిస్తాన్ అంగీకరించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారతదేశం తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి మిశ్రీ ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం భారతదేశం సరిహద్దు వెంట కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ సైన్యం నియమాన్ని ఉల్లంఘించి కాల్పులు జరిపారు. ఈ విషయంపై శనివారం రాత్రే పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని, తమ సైన్యం తగిన రీతిలో సమాధానం చెబుతోందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి తీవ్రంగా హెచ్చరించింది. ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్టు- భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టు-కున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్టు- చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిం దన్నారు. అయితే పౌరులే లక్షయంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు. ఐఏఎఫ్ ఇన్‌స్టలేషన్లను పాక్ టార్గెట్‌గా చేసుకుని దాడులు జరిపినట్టు- మార్షల్ అవదేశ్ కుమార్ చెప్పారు. అయితే వాటిని మధ్యలోనే అడ్డుకోవడంతో భూతలంపై ఎలాంటి నష్టం జరగలేదన్నారు. వెస్టర్న్ ఫ్రంట్ వెంబడి ఎయిర్ బేస్‌లు, కమాడ్ సెంటర్లపై దాడులను పూర్తి సమన్వయంతో తిప్పికొట్టామని, ఎలాంటి దాడులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామని మార్షల్ భార్తి చెప్పారు.

# ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

### కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ



బెంగళూరు,మే12ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు. 2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు.

## నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.



## పాన్ ఇండియా పేరుతో వంచన

**అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు**

వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు.



## నందమూరి కుటుంబంలో మరో తారకరామారావు



నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది.

## ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్



పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.



## బెంజ్ సినిమాలో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు.

రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు-.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు.

## మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం

**కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్**

హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ



ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది.